


# లాజిక్

నందుల
వెంకటేశ్వరరావు

# "కిష్టయ్యా !"

గోపన్న ఆశగా కేకేశాడు. అలవైకుంఠ పురంబులో ఆమూల సౌధంబులో కాక చలికాలం, పాలసముద్ర మధ్యాన చల్లటి మంచుగడ్డలాంటి ఆదిశేషువుపైన, వణుకుతూ పడుకుని ఉన్న శ్రీ మహావిష్ణువుకు మళ్ళీ ఇంకోసారి మనసు పీకింది. కలికాలం కాబట్టి కేసుల్లేని ప్లీడర్లా ఉన్నాడు విష్ణుమూర్తి. శ్రీ కృష్ణావతారములోని భక్తుడెవ్వరైనా తనను మళ్ళీ పిలుస్తున్నాడేమోనన్న సందేహం కలిగింది. అందుకే ఆశ చావక చలికి కొంకర్లు పోతున్న కాళ్ళనూ, వేళ్ళనూ, స్వాధీనంలోకి తెచ్చుకుంటూ "దేవీ" అని పిలిచాడు.

ఆ దేవి చాలా నిద్రలో ఉంది. ఒకసారి మూలిగింది. మగతగా శ్రీ మహావిష్ణువు ఆత్రుతగా లేచి అన్నీ సర్దుకున్నాడు. ఆత్రుతగా భక్తుడి దగ్గరకి ప్రయాణానికి- దగ్గరాదాపా!

ఆ మహానుభావుడు ఈ సన్నాహంలో ఉండగా శ్రీ మహాలక్ష్మికి నిజంగానే మెలుకువ వచ్చింది. నాథుడి ఆత్రుతను చూడగానే కోపంగా అంది "మిమ్మల్ని కాదన్నానా మళ్ళీ మీరెందుకు లేచారు."!

"అదికాదు దేవీ ఆ భక్తుడు......" నీళ్ళు నమిలాడు విష్ణుమూర్తి.

భక్తుడూ లేదూ_వల్లకాడూ లేదు. ఇది కలియుగం స్వామీ. ఈ యుగంలో మనల్ని పిలిచేవారేవుండరు. అథవా పిలిచినా వాళ్ళు చేసిన పాపిష్టి కార్యాలకి అడ్డంగా మన్ని వాడుకుని ఇరికించడానికే. మహాలక్ష్మి విష్ణుమూర్తికి ఓదార్పుగా అంది. అయినా మనకెందుకు కడుపులో చల్ల కదలకుండా పాలసముద్రం మీద ఇల్లరికపుటల్లుడులా వుండక "పోనీ ఆతడెందుకో పిలుస్తున్నాడు తెలుసుకునేందుకు ఒకసారి నువ్వు రాకూడదూ" అన్నాడు విష్ణుమూర్తి.

మండిపడింది లక్ష్మీదేవి. "భూలోకానికే- అందులో ఇండియాకు భస్తేరాను. కావలిస్తే అమెరికాపోతాను. మీరిక్కడినుంచి దిగడానికి వీల్లేదు. అయినా అతడే ఉద్దేశంతో పిలుస్తున్నాడో తెలుసుకునేందుకు మీ దివ్యదృష్టి ఉందిగా ఉపయోగించండి." అందిమహాలక్ష్మి.


గోపన్న మూడోసారి తలచుకున్నాడు.

కిష్టయ్యా !"

తన కృష్ణావతారంలో కంసుడి ఆహ్వానం మీద బయల్దేరిన బలరామకృష్ణులు కంసుడ్ని జయించి రాజకీయాల్లో మునిగి కృష్ణుని చిన్ననాటి సన్నిహితుడైన గోపాలుడెవడైనా పిలుస్తున్నాడేమోనన్న శంక ఒక్కక్షణం మనస్సు నిడులాయమానం చేసినా మనసుని పట్టుకుని మతిసారించాడు, లక్ష్మీపతి,

అలనాటి గోపన్న కాదీ గోపన్న. అతను స్మరించేది కృష్ణుణ్ని కాదు కృష్ణారావుని.

సదరు కృష్ణారావు చక్కటి ప్రజానాయకుడై రాజధానిలో తన గృహంలో మెత్తని ఫోమ్‌బెడ్ మీద సుతిమెత్తని ఆంగ్లోఇండియన్ వక్షోజాల మధ్య నిషాలో ఖుషీగా ఉన్నాడు.




అహింసా వ్రతం అవతగ్గ ప్రజా సేవలో నిజమైన మనిషిగా మెత్తగా కత్తిగా కూడుకూ గుడ్డకూ పనికిరాని ఈ ప్రాణాన్ని దాక్షిణ్యంగా పాలించే అక్కమీద కూర్చుని ఉన్నాడు. కిరీటం లాంటి టోపీ. కవచంలాంటి చేష్ట కోటూ మణిమెత్తని ఉల్లి పువ్వులాంటి శరీరాన్ని కమక మేళ్ళలాటి ఖద్దరు మరక్క ఇచుకున పెరుగున్న. పగలు ప్రజల కోసం, రాత్రి తన కోసం బ్రతికే ప్రజాజీవి. అతడి వంశం దేశోద్ధరణలో పేరుమోసింది.

అలసటవస్తూంది. ఇంక వ్రేకులు అవీ అడక్కండి.

* * *

అంగలూరు దక్షిణాన రంగళాయి పురానికి తూర్పున మూడు ఊళ్ళను కలిపే రోడ్డుకుఉత్తరంగా వెలిసిందిఉన్నవారిపాలెం. ఉన్నవారి పాలెం నిండా వున్న జనం.పూర్వం ఆ గ్రామం ముసుగుసవరించుకొని పూర్వ సువాసిని వికారంగా ఉండేది. కాని ఇప్పుడు పండుము త్తయిదువులా నిండుగా ఉంది. కారణం గ్రామానికి సంబంధించిన కృష్ణారావు గారిప్పుడు నాయకులు, అయినా ముండాపాలెంకి ఇంతకళ దేనికి, నాయకులు ప్రతివారూ ఈ విధంగా తమ జన్మస్థలాలను బాగుచేసుకుంటున్నారా ? అని అడక్కండి.దానికి కారణం ఉంది. కృష్ణారావు గారి తండ్రి రామనాథంగారు ఆ ఊరు విడిచి ససేమిరా సిటీలో అడుగు పెట్టననడమే.

అందుకే తండ్రిగారిని అడపాదడపా పరామర్శించే నిమిత్తం కొంచెం అమంగళాకరంగా తోచిన రాజకీయవాదులకు పవిత్రమైన ముక్క కృష్ణారావుగారు విచ్చేయడం జరుగుతుంది- ఎంత విమానాల్లో ప్రయాణం చేసినా అవి రాలేని ప్రదేశాలున్నాయి. వాటిని మిగతా వాటికి కలపడానికి రైళ్లున్నాయి. లేకపోతే రోడ్లున్నాయి. వాటికి ట్రాన్స్పోర్టు ఒకటి ఉంది, ఉన్నవారి పాలేనికిరోడ్డుట్రాన్స్

పోర్టు అయినా మూడురోడ్లు కలిపే వరకే ఉంది, ఆపైన రోడ్డంతా భారతదేశంలో అభివృద్ధి చెందని పల్లెటూళ్ళ రోడ్లు గోతులూ, గొప్పుల్ని సూచిస్తుంది. కాని కృష్ణారావు గారి రాక సందర్భంగా దేశాభ్యుదయానికిపల్లెటూళ్ళ పునాదులు అన్నసూక్తి ప్రకారం దేశాభ్యుదయ వాంఛితమై ఉన్నవారిపాలెం అభివృద్ధి మొదలయింది. తదుపరి ఆ ప్రాంతానికి అదర్శప్రాయమైనవి ఎన్నో లభించాయి. ఈ పైన చెబితే కథ ప్రక్కకి నడవవచ్చు. కాని ఒకటి మాత్రం చెప్పదలచు కున్నాను. పల్లెటూళ్ళను దేశం పునాదుల్లో వేసి ఆ పైన ఏం కట్టదలచు కున్నారు అని నన్నడక్కండి.

*　　　*　　　*

రామనాథం గారి హయాంలో మొదటిసారిగా రాజకీయ జీవితంలో అడుగు పెట్టింది ఉన్నవారిపాలెం. రామనాథంగారు చాలా తెలివైనవాడు. అయితే ఒక్కొకసారి ఒక్కొక్క అడుగు పెట్టి నోట్లతో ఓట్లను కొనుక్కుపోయే పెద్దల్ని పరిశీలించే సరికి అతనిలో ఏదో జ్ఞానోదయం అయింది. మనిషిలోని స్వార్థం బయటపడింది. నిస్వార్థమైన దేశసేవ అనే దాంట్లో స్వార్థానికేం కలిసి రావచ్చునో అందాదు ఆ ప్రజాసేవకు నోట్లు ఖర్చుపెట్టి ఓట్లు కొనడం ఎందుకు ?

పదవీ దాహం !

పదవి నాకేం ఇస్తోంది.

అణుశక్తిని సద్వినియోగంచేస్తే దేశక్షేమం దుర్వినియోగంచేస్తే దేశక్షామంలాగ పదవి అనే పదానికి రెండువైపులా పదును ఉంది- అది సత్కార్యాకి నియోగిస్తే మహత్తరమైన కార్యాలూ, అద్భుతాలూ ఎన్నో సాధించవచ్చు. వ్యతిరేకంగాచేస్తే దానికి రెండింతలుచేయవచ్చు. మనిషిలోని విజ్ఞానం బుద్ధి చాలా సూక్ష్మమైనవి. అవి క్లిష్టమైన జటిలమైన పరిష్కారాలకోసం వాటి తెలివితేటల్ని దుర్వినియోగపరచవు. నియమశీలుడైన నీతిపరుడైన రాముడిలో మంచితనంకంటె వ్యక్తిఎటువంటివా

## ఘోష!

●

ప్రతి రాత్రీ -
కళ్ళు మూయగానే...
వాడిపోయిన ఓ చెట్టు
నా కళ్ళకు కనిపిస్తుంది !
ఆ చెట్టు కొమ్మపై
రెక్కలురాని ఓ పావురం
దానిగుండెల్లో... నిర్దాక్షిణ్యంగా
నెత్తురుత్రాగే వేటగాని బాణం !
ఆ చెట్టుక్రింద నీడలో
భవిష్యత్తు కొరకు చూసే
లోకం తెలియని ఓ పాప
ఆ పాప కడుపులో కత్తిపాలు
పసికళ్ళలో ప్రాణంలేని జాడలు!
యీ కల నిజం కారాదని
నా హృదయం ఘోషిస్తోంది !

— చింతపల్లి నాగేశ్వరరావు

డైనా రావణాసురుడిలోని స్త్రీ వాంఛ చెడు ఆలోచనల్లరేపే మనిషి ఆకర్షితుడవుతాడు. సరే చెడుచేస్తూ మంచిచేస్తున్నామని మనిషి కెలా చెబుతామయ్యా అందుకనే ప్రజలకర్థం కాని పదం రాజకీయం. ఎప్పుడూ నీతి, భగవంతుడు, నిజాయితీ అన్న ఈ బోధల్ని విన లేకే క్రీస్తుని శిలువ ఎక్కించారు జనం. రాజకీయంఅంటే ఒకటే. ప్రజలు చెప్పిందేనీతి, ఆ ప్రజలకు మనంచెప్పేదే నీతి.

ఇదీ రామనాధంగారి ఆలోచన.

ఆయన అవిచ్ఛిన్నంగా స్వాతంత్ర్యం వచ్చిన ఇరవై సంవత్సరాలదాకా రాజకీయాలకు సేవచేసి పండిపోయారు. వారు రాజకీయాలు నాలుగు టర్మ్‌లోఉండగా కృష్ణారావు పాతికేళ్ళవాడు. గోపన్న అతని సన్నిహితుడు కృష్ణారావుకి రాజకీయాలేంవంటపట్టలేదు. పగలుచూసిన పడుచునల్లా పసిగట్టి పసుల పాకలోకట్టే బాధ్యత గోపన్నది. అతడి దండ గుండె అలాటివి. స్వామిభక్తి అలాటిది. కాని రామనాధంగారిది ధర్మ ప్రభుత్వం చాలాకాలం అవిచ్ఛిన్నంగా సాగిపోయిన ఈ ప్రేమాయణానికి ఒకచోట కట్టపడింది. బుచ్చిరెడ్డికి కొత్తగావచ్చినకోడలు గోపన్ననీ, కృష్ణారావునీ, నానాఅల్లరిచేసి చివరకు ఏమీచెయ్యలేని పరిస్థితుల్లో ఆత్మహత్యచేసుకుంది. అదీ పోలీసులకి ఒక ఉత్తరం వ్రాసిపెట్టి. అది బయటపడితే పుట్టిమునిగే వ్యవహారమే అందుకనే సమయానికి గోపన్న ఆదుకున్నాడు. పోలీసుకేసుకేమిగానీ ఇట్టేఫైసలాఅవుతుంది. కాని పరువు విషయమో ఏంచేసినా మూడో కంటికి తెలియకుండాచేసే రామనాధంగారు ఇలా తెలివితక్కువతనంగా ప్రవర్తించిన కుమారుడి ప్రవర్తనకు చలించారు. అందుకనే కుర్రవాడికి రాజకీయాల్లో శిక్షణఇచ్చేందుకు మేనమామదగ్గరికి పంపారు. ఆ విధంగా అంతవరకు ప్రాణానికిప్రాణమైఉండే గోపన్న కృష్ణారావుగారిలిద్దరూ విడిపడ్డారు. మళ్ళా ఆనాటికీనాడు తన ప్రియసఖుని తలుచుకుని గోపన్న గొంతెత్తిపిలిస్తే అది రాంగ్‌నెంబరై విష్ణుమూర్తికిచేరింది. తన్ను పిలిస్తే ఏమిలే, తనపేరుగలభక్తుడ్నిపిలిస్తే ఏమిలే కేసుటేకప్ చేద్దామనుకున్నాడు విష్ణుమూర్తి, కాని వరల్డ్ పాలిటిక్స్‌లోకిగాని, ఇండియన్‌పాలిటిక్స్ లోకిగానిఅందులోఆంధ్రాపాలిటిక్స్‌లోకి అసలే దిగనని లక్ష్మీ దేవికి ప్రమాణంచేసి ఉన్నాడు విష్ణుమూర్తి. అదేమిటంటే తన మంగళ సూత్రాన్ని చూపించిందా మహాసాధ్వి పోనీ గోపన్న పిలుపును కృష్ణారావుకందచేద్దామనుకున్నాడు విష్ణుమూర్తి. కాని అప్పటికే కృష్ణారావుగారి స్పెషల్‌ప్లేన్ ఢిల్లీ దాటి ఆంధ్రా వైపు పయనిస్తోంది. అంత అత్యావసర పరిస్థితి ఏమిటి?

* * *

"ఆ ఏలిముద్దరేదో ఏసి ఆ ఏభై తెచ్చుకోరా" అచ్చువన్న సలహాఇచ్చాడు.

"నే నేయనే నాయనా! నేనెందుకేయాల. ఏభై చేతిలోపెడుతున్నాడంటే ఎం తప్పురాసుకుంటున్నాడు. గోపన్న బింకంగా సమాధానమిచ్చాడు.

"ఏటేటీ ధర్మ ప్రభువులు తెరినే అంటావురా ఏదీ అప్పనంగా ఏభై ఇస్తున్నది చాలక ఏం ఆయనకి రెండునేతులులేవనా?నువ్వేళ్ళకపోతే ఆ రెండో ఏలిముద్దరేదో ఏసుకుని ఆ డబ్బేదో ఆయనే తీసుకుంటాడు. అయినా పెద్దోళ్ళ ఎవారాలుమనకేటిరా? అచ్చువన్న" లోకం, లౌక్యంతెలియని కుర్రనాగన్న. గోపన్న ధోరణిచూస్తే చిరాకేసింది.

"మనకెందుకు మనకెందుకు? అని ప్రతివాడు మడికట్టుకోండయ్యా! అవతల ఆడు ఆ సిమీద ఆ సిపెంచుకునిపెద్దాడయిపోతాడు మనంమాత్రంబొచ్చెలూ-బొమికలతో మిగులుదాం" ఆవేశం తొంగిచూసింది గోపన్న గొంతులో. ఎవడేంతిన్న తాగినా ఆ గంజే గందరా-మనం మట్టి బొచ్చెను నులకమంచం నడుమపెట్టుకుతింటాం. అదే ఆళ్ళు ఎండికం

చాల్లో గళాసుల్లో పెద్ద పెద్ద మేజాలమీద పెట్టుకు తింటారు చెమిచాలతో. మనం కల్లుముంతలతో తాగుతాం.అదే అందమైనసీసాల్లో అళ్ళు తాగుతారు. కాని ఏంచేసినా ఓరబ్బీ మన్నితగలేసినా అళ్లని తగలేసినా ఒకలాగేరా! అందుకని నా మాటిని..." లచ్చువన్న వేదాంతంతో నచ్చ చెప్పబోయాడు.

"నేను ఇననయ్యా... ఈపాటికి మనపొలమంత రాయించుకునేఉంటాడు. మనమేమో కళ్ళుమూసుకుపోయి ఏలిముద్రలెక్కడేయమంటారు. బాబూ! అని అడుగుతూనేఉంటాం. ఎంతప్పురాసుకుంటున్నాడో ఏమో!" గోపన్న కోపంగా అన్నాడు.

"ఓరెర్రెదవ రాయించుకోడానికి మనదంటూ ఏవేడిసిందిరా. గోచీగుడ్డతప్ప! "లచ్చువన్న నవ్వాడు." ఒరేయి రామనాథం బాబు ఏంచెయ్యడానికైనా సమర్థుడురా. మరి ఆ బాబుకీ ఏలిముద్రే నీకీ ఏలిముద్రే కాని ఆ బాబు ఈ ఊరేలుతున్నాడు. నువ్వేటిజేస్తున్నావురా లచ్చువన్న వెటకారంగా అన్నాడు. ఏదైనా బుద్ధిసేదుర్రలోఉంటే పరిగాని లేపోతే నీకేగతి ఆ బాబు కాకితే ఏదిరా" పెత్తందు దలక చట్టి ఎలికేవాలేదాడు లచ్చువన్న [illegible] అటు చెప్పేవట్లపెయ్యి పేపోతే నీమూలానేమవుద్ది....

"ఏటిసెయ్యగలో్నే సూపిస్తాను బాబూ"కర్ర తీసుకుని విసురుగా వెళ్ళిపోయాడు గోపన్న.

గోపన్న ఈ ముక్కఅన్నాడని ఆనోటా ఆనోటా రామనాథంగారికి తెలిసింది, అప్పటికి నవ్వి ఊరుకున్నా. గోపన్న ధైర్యాన్ని గురించి ఆలోచించటం మొదలుపెట్టారాయన. ప్రక్కూరి ప్రెసిడెంటు—తనకు ప్రత్యర్థి అయిన ముత్యాలరావుతో తిరుగుతున్నాడు ఈ మధ్య గోపన్న తన్ను చిన్నతనంచెయ్యడానికి ముత్యాలరావు పథకంకాదుగదా అన్న అనుమానం తగిలింది రామనాథంగారికి. వెళ్ళిన గోపన్న ఊరికేఊరుకోలేదు ప్రక్కూరి ప్రెసిడెంటు ముత్యాలరావుని తీసికెళ్ళి పట్నంలో బ్యాంకులో అప్పుకోసం అప్లికేషను దాఖలు చేశాడు,

"ఈ ఊళ్ళో సహకార పరపతి ఋణాల శాఖఉందిగా అందులోని సహకార బ్యాంకులోగాని అప్పుదొరకలేదా" బ్యాంకు మేనేజరుగారు ప్రశ్నించారు.

"చిత్తమండి! అందులో సహకారమే లోపమండి" గోపన్న వినయంగా సమాధానమిచ్చాడు. గోపన్న కదలికలు గమనిస్తున్న రామనాథంగారు రెండోనాటికి జీపువేసుకుని మేనేజరుగారిదగ్గరకివెళ్ళారు. లాంఛనప్రాయమైన మాటల తర్వాత అసలు విషయం కదిలించారు రామనాథంగారు కృష్ణారావుగారి పేరు విన్న మేనేజరుగారికి రామనాథంగారు వారి తండ్రికావటం ఒకటీ, పైగా వారు తలుచుకుంటేనాలి ఆ ఫిర్కాలో ఆకుకూడా అల్లాడదనే విషయం రెండోది తెలుసుకుని మనసులో వణుకుపట్టుకుంది.

పరిస్థితుల్ని ఆకళించుకున్న ముత్యాలరావు గోపన్న వేలిముద్ర ద్వారా కృష్ణారావుకి ఒక ఉత్తరం వ్రాయించారు. అందులో కృష్ణయ్యకి గోపన్న చిన్నతనం సేవలన్నీ పొందుపరచి పరోక్షంగా హెచ్చరించారు.

**రేపు సుఖించడానికి ఇవాళ కష్టించాలి**
**రేపు జీవించడానికి ఇవాళ మృత్యువునైనాఎదుర్కోవాలి**

కృష్ణారావు గారికి బెదిరింపులు లెక్కలోవి కాదుగానీ బుచ్చిరెడ్డి కోడలిచ తరంతాలూకూ అవశేషాలు ఏమన్న గోపన్న దగ్గర మిగిలి ఉన్న యేమోనన్న అనుమానం ఒకటి.గోపన్న ముత్యాలరావుయంత్రాంగంలోనడవటంరెండు ఈ విషయంలో తండ్రి కూడా ఉండటం మూడు, ఈ కారణాల మీద అర్జంటుగా బయల్దేరి వచ్చారు కృష్ణారావుగారు.అంతవరకు వ్యవహారాల నివేదిక క్షుణంగా పరిశీలించారు కృష్ణారావుగారు. ఆపై రాజకీయాల్లో తలనెరసిన తండ్రిగారికి లోపలి బుర్ర ఇంతచిన్న దేమిటా అన్న ఆశ్చర్యం వారికి కలిగింది. అందుకనే తండ్రిగారిని ప్రక్కకి పిలిచి నీతి బోధలాటి మందలింపు చేశాడు.

"ప్రస్తుతం సంఘం ఎలా ఉదంటావు? పూర్వంలా మనుషుల అజ్ఞానం మీద పెత్తం దారీ వ్యవస్థలోనూ బ్రతకలేం. మనం కాలంతో అనుగుణంగా పాలిటిక్స్ మారాలి. దానితో బాటే పాలిటీషియన్ల రంగులు మారాలి అయినా ఈ వ్యవహారంలో ఇంత చులకన పడిపోయా వేమిటి? మన వ్యవస్థ ఏమిటి? ప్రజాస్వామ్యం. గొర్రెతలల్లాటి మనుషుల నెన్నుకొని వాళ్ళద్వారా రాజ్యం చేయించు కోవడం అని వెనకటికి ఒకాయన అన్నాడు" ఎంత గొర్రెలయినా అందులో కొన్ని తెలివిగలవి ఉద్భవిస్తూనే ఉంటాయి. ఇలాటి గొర్రెలు మార్గాన్ని ఆలోచిస్తూనే ఉంటాయి. ఇలాటి గొర్రెలు సగటున కోటికి ఒకటిగా లెక్కవేసుకోవచ్చు. అందులో నాయకత్వానికి పనికి వచ్చే గొర్రెలొకటీ అరా ఉండవచ్చు అవి మనం అడ్డుపెట్టినా పైకి వస్తాయి. కాని మిగతా వాటిని మనం మీద చెయ్యివేసిదువ్వి పైకి తీసుకొచ్చి కావాలను కొన్నప్పుడు సమాధి చెయ్యవచ్చు-

ఎవరైనా నీకు లొంగి ఉన్నారా. జులుం చెలాయించు. నీతో సమానంగా ఉండి నిన్నెది రించారా సంధిచేసుకొని మైత్రి ఏర్పరచుకో. ఎందుకంటే వాడికి తనొక్కడి వ్యవహారమే కాదు, పదిమంది నాకట్టుకోగల తెలివితేటలు ఉంటాయి. వాటితో మన మనుగడకే ముప్పు తేగల ప్రమాదం ఉంది, ఎవరైనా నీకుపై నుంటే వాడికి నమస్కారము చెయ్యి. అదే నీకు పిడికిలి మధ్య ఇమడ గలిగితే నొక్కియి నీకు కిందఉంటే మొట్టికాయ వెయ్యి. ఇదే తెలివి గల వాడి సూత్రం"

అయినా ఇప్పుడు గోపన్న అడిగినదాంట్లో తప్పేముంది. ప్రజాభిప్రాయం గౌరవించడం మన కర్తవ్యం. అలాటి ప్రజల్లో ఒకడైన గోపన్న అభిప్రాయం కూడా గౌరవించటం మనకర్తవ్యమే. బ్యాంకు అప్పులు గోపన్న వరకే పరిమితం కానివ్వకు. మన ఊరివారం దరికి అవి ఇప్పించగల ఏర్పాటు చెయ్యి, అది నీ చేతులు మీదుగా ఆ బ్యాంకు అప్పు అందుకునే మొదటి రైతుగా ఏర్పాటు చేసి దండవేయంచి, ఫోటోతీయించి పేపరుకేర్పాటు చెయ్యి, ఇదే టైములో ముత్యాలరావునీ గోపన్ననీ విడదియ్యి,

కృష్ణారావు గారి మాటలు గీతబోధలా పనిచేశాయి. ఏర్పాట్లన్నీ చకచకా జరిగి పోయాయి. కృష్ణారావుగారి ఘనత ప్రశంసిం చదగినది. గోపన్న రాజకీయంగా మరి కొంత పుంజుకున్నాడు. అతనిప్పుడు రామనాధం గారి కుడిభుజం.

కొద్దికాలం పోయాక కృష్ణారావుగారు తండ్రిగారికి ఆలోచన చెప్పారు."ఆ సహకార బ్యాంకు వ్యవహారాన్ని నువ్వేం చూసుకో గలవు నమ్మకస్తుడైన గోపన్నకి ఆ పని ఇప్పించే ఏర్పాటుచూడు."

అలాగే చేశారు

ఏడాది తిరక్కుండా నాలుగు లక్షల సహకార బ్యాంకు ధనం దుర్వినియోగం చేసినట్లు గోపన్నను పోలీసులు తీసుకు పోతుంటే తప్పు రామనాధం గారికి కుమారుడి లాజిక్ అర్థం కాలేదు.

విషమూర్తి మళ్ళీ క్రిందకు తొంగిచూడ లేదు.

అయ్యో! ఇదిరాజకీయం మరి!